


వ్యవసాయ కూలీలపై పిడుగు ..

ముగ్గురు దుర్మరణం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -161 గురువారం 11 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రక్షణ శాఖ భూములివ్వండి

## రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్

రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ

లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం

రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



న్యూఢిల్లీ, **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారుఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు..**మిగతాది** 2లో...

# 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

## భారత్-రష్యా సైనిక విన్యాసాలు

ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..



రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్

'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో వారం రోజుల పాటు కసరత్తు

నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు

న్యూఢిల్లీ, **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**
అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. **మిగతాది** 2లో...

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ

జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ

ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం



# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

## సమిక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి



హైదరాబాద్, **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. **మిగతా** 2లో...

# ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్

సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



ఖాట్మండ **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు.**మిగతా** 2లో...

# రాజీనామా ప్రసక్తే లేదు..

ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్

ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య

బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్

పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి




# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్, **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు**మిగతాది** 2లో...

# అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి




# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

భారీ ఆదాయం కోల్పోవడమే

ప్రధాన అడ్డంకి అని వెల్లడి

స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్

రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు– మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%–%ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 'ఎక్సర్‌సైజ్ జాపడ్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.

రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

# రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా



తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు– సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ–' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు–, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

**భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి**

**స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు చైర్మన్ సంజయ్ అగర్వాల్**

**రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల**

**సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెట్రోల్, డీజిల్‌లను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆదాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి ఈ రెండు ఇంధన ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధిస్తున్నాయి. ఈ రెండు పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోందని సంజయ్ అగర్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో, రాబడిని కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.గత వారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇదే విషయంపై స్పందించారు. చట్టపరంగా ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, అయితే తుది నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. "రాష్ట్రాలు అంగీకరించి, జీఎస్టీ కౌన్సిల్‌లో పన్ను రేటుపై ఏకాభిప్రాయానికి వస్తే, దానిని చట్టంలో చేర్చడం జరుగుతుంది" అని ఆమె పేర్కొన్నారు.2017 జూలైలో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, ఆల్కహాల్ వంటి ఉత్పత్తులను దాని పరిధి నుంచి మినహాయించారు. అనేక రాష్ట్రాలకు వాటి మొత్తం పన్ను రాబడిలో 25 నుంచి 30 శాతానికి పైగా ఆదాయం పెట్రో ఉత్పత్తులపై విధించే వ్యాట్ ద్వారానే వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ కీలక ఆదాయ వనరును వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడమే ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారింది.

# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం.

అందరూ కలిసికట్టు–గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు– ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు– వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు–, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# రాజీనామా ప్రసక్తే లేదు..

**ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.

కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు.

తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు.

తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.

# అవినీతి సొమ్మును కక్కిస్తాం

**రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు**

**మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**



నల్గొండ, **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ– రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు– ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు

# నేటి యువత అడుగులు వేయాలి

### సత్తుపల్లి ఎమ్మెల్యే దయానంద్

**సత్తుపల్లి/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):**వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు నేటి యువత అడుగులు వేయాలనీ సత్తుపల్లి ఎమ్మెల్యే దయానంద్ అన్నారు. బుధవారంసత్తుపల్లి పట్టణం-రజక కమ్యూనిటీ హాల్ లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమె పోరాట పటిమనుస్మరించుకున్నారు..తెలంగాణ వీరనారి ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి,భూమి కోసం ,భుక్తి కోసం పోరాడిన ధీశాలి మన చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆమె ఆశయాల సాధనకు నేటి యువత అడుగులు వేయాలనీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..



అనంతరం దోబి ఘాట్ నందు మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, నిమ్మటూరి రామకృష్ణ,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం నాయకులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు..



## ఇల్లంద గ్రామంలో ఘనంగా

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**వర్ధన్నపేట/సెప్టెంబర్ 10(జర్నలిస్ట్ వార్త):**



చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఇల్లంద గ్రామంలో రజక జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిశాల రాజేష్ చాకలి ఐలమ్మ చిత్ర టానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసంతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు అని ఎదురు తిరిగిన ఐలమ్మ నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ తెలంగాణ రాష్ట్రం లో అనేక ఉద్యమాలకు ఇప్పటికీ స్పూర్తిగా నిలుస్తున్న ఓ వీర నారి నీకు ఇవే మా వందనాలు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనుషులు మునుగుంట్ల సూరయ్య మునుకుంట్ల రాము మునుకుంట్ల సాయిలు పరకాల యాదగిరి పరకాల నాగరాజు కందుల మల్లయ్య మునుకుంట్ల బిక్షపతి మునుకుంట్ల సంపత్ మునుకుంట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలి.

### వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు

**వర్ధన్నపేట/సెప్టెంబర్ 10(జర్నలిస్ట్ వార్త):**
చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలని వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆరెల్లి ప్రభాకర్ అన్నారు. బుధవారంచాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వద్ద రజక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆరెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు




ఈ సందర్భంగా ఎస్సై సాయి బాబు,
రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేళ్ల ప్రభాకర్ లు మాట్లాడుతూ పాలకుర్తి పుట్టల పంపు పొలం లో అమరధామం నిర్మించాలన్నారు.
ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఐలమ్మ ఫోటోలు ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాదులో విగ్రహాన్ని ఇంద్ర పార్క్ వద్ద ఆవిష్కరించాలన్నారు రాష్ట్రంలో 42 లక్షల మంది రజకులు ఉన్నారనీ 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో
సిపిఐ మండల కార్యదర్శి బొడ్డుపల్లి సాయిలు, రజక సంఘం నాయకులు లొంక ఐలయ్య, ఎర్రం పెద్ద ఉప్పలయ్య, ఎర్ర యాకయ్య, ఎర్రం చంద్రమౌళి, నారాయణ పొన్నం ప్రభాకర్, ఎర్రం రంజిత్, గుడి కందుల రాజు, రజక సంఘం మండల అధ్యక్షులు ఆరెల్లి వెంకటయ్య, ఓరుగంటి యాకయ్య, సోమయ్య, ఉల్లంగుల కుమారస్వామి.తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి..

### పాప తల్లిదండ్రుల కు ప్రగాఢ సానుభూతి తేలిపి ఓదార్చిన..సత్తుపల్లి ఎంఎల్ఏ



**సత్తుపల్లి/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):**
ఇంటి ఆవరణలో ఉన్న ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన బుధవారం సత్తుపల్లి మండలం సత్యం పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి పంచాయతీ పరిధిలోని సత్యం పేట గ్రామంలో సోయం శివ - సంధ్యారాణి దంపతుల కుమార్తె మోక్ష దుర్గ( 01) ఇంటి ఆవరణంలో ఉన్న ఇంకుడు గుంత పై మూత లేకపోవడంతో మంగళవారం సాయంత్రం ఆ చిన్నారి నడుచుకుంటూ వెళ్లి అందులో పడి పోయింది. అయితే కుటుంబ సభ్యులు గమనించకపోవడంతో కొద్దిసేపటికి ఆ చిన్నారి మృతి చెందింది. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయకుమార్, సత్యం పేటకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు ఓదార్చి చిన్నారి మోక్ష దుర్గ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా సోయం శివ, సంధ్యారాణికి మొదటి సంతానం బాబు జన్మించగా రెండో సంతానం మోక్ష దుర్గ జన్మించింది. ఇక చిన్నారి మోక్ష దుర్గ మృతితో సత్యంపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సమాజంలో అన్యాయం, అణచివేతలకు

# పోరాడిన విరానారి చాకలి ఐలమ్మ

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**
సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్పూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.
చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్పూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ



ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దొరల పాలనకు చరమగీతం పాడిన

# వీరవనిత చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఘన నివాళులు**

**తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత**

**హుజురాబాద్ / సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**
దొరల పాలనకు చరమగీతం పాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ అన్నారు.చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం పూలమాలవేసి నివాళులు అర్పించారు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్



హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు పంజాల తిరుపతి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి పూర్తి నిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ గారి 40 వర్ధంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి.తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని బీసీ ఆజాద్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ పేర్కొన్నారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ప్రథమరాలు అని ఆయన అన్నారు.

## వ్యవసాయ కూలీలపై పిడుగు ..

# ముగ్గురు దుర్మరణం

**%జోగులాంబ గద్వాల జిల్లాలో ఘటన**

**ముగ్గురు వ్యవసాయ కూలీలు మృతితో అయిజ మండలంలో విషాదశ్ఛాయలు**

**పిడుగుపాటుకు మరో నలుగురికి గాయాలు**

ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద తలదాచుకోవద్దని వాతావరణ శాఖ అధికారులు పదేపదే విజ్ఞప్తి చేస్తుంటారు. అయినా ఆ విషయంపై అవగాహన లేని ముగ్గురు వ్యవసాయ కూలీలు వర్షం పడుతున్న సమయంలో తాటి చెట్టు కింద తలదాచుకుని మృత్యువాత పడిన విషాదకర ఘటన తెలంగాణ రాష్ట్రం, గద్వాల జోగులాంబ జిల్లా, అయిజ



మండలంలో చోటుచేసుకుంది.
వివరాల్లోకి వెళితే.. భూంపూర్ గ్రామానికి చెందిన సర్వేశ్ (19), పార్వతి (40), పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్య (38) అక్కడి ఓ రైతు పొలంలో కూలీ పనులకు వెళ్లారు. నిన్న మధ్యాహ్నం సమయంలో వర్షం మొదలవడంతో వారు తాటి చెట్టు కింద తలదాచుకునేందుకు వెళ్లారు. అదే సమయంలో మిగిలిన నలుగురు - జ్యోతి, రాజు, కావ్య, తిమ్మప్ప - చెట్టుకు దూరంగా ఉండగా, ఒక్కసారిగా చెట్టుపై పిడుగు పడింది. పిడుగుపాటుతో చెట్టు కింద ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, మిగిలిన నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

ఈ విషాద ఘటనతో అయిజ మండలం ఉలిక్కి పడింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి సంబంధిత నివేదికను సిద్ధం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## జననీ నర్సింగ్ హోమ్ లైసెన్స్ రద్దు చేయాలని రోడ్డెక్కిన బాధిత కుటుంబలు

**నర్సంపేట/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):**
జననీ నర్సింగ్ హోమ్ లైసెన్స్ రద్దు చేయాలని రోడ్డెక్కిన బాధిత కుటుంబలు రోడ్డెక్కరు. బుధవారం నర్సంపేట పట్టణంలో జననీ నర్సింగ్ హోమ్ డాక్టర్ నవత గత కొన్ని నెలలుగా కొమ్మల సింగ్య తండా గ్రామానికి చెందిన బానోతు రమ్యకు గత కొన్ని నెలలుగా డాక్టర్ నవత వద్ద వైద్య సేవలు




తీసుకుంటున్న రమ్య బేబీ అంగవైకల్యంతో ఉన్నదని స్కానింగ్లో చెప్పకపోవడంతో బానోతు నవీన్ రమ్య కుటుంబ సభ్యులు బంధువులు వరంగల్ రోడ్ చౌరస్తాలో రాస్తారోకు నిర్వహించడంతో వరంగల్ రోడ్, నెక్కొండ రోడ్, ద్వారక పేట రోడ్డు,లో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయా

# బయ్యారంలో ఏదేచ్ఛగా మట్టి దందా.....?

## -పట్టించుకోని అధికారులు



**బయ్యారం/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల కేంద్రంలో అక్రమ మట్టి దందా జరిపే కొంతమంది తమ పలుకుబడితో ఎటువంటి మట్టి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి.బుధవారం చర్లపల్లి గ్రామ శివారు ఫారెస్ట్ గెస్ట్ హౌస్ పక్కన సరిహద్దు ప్రాంతంలో జేసిబి యంత్రంతో మట్టిని తొవ్వుతూ ట్రాక్టర్ల ద్వారా మండల కేంద్రంలోని కొత్తగా నిర్మిస్తున్న గృహ నిర్మాణ వినియోగదారులకు మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. సంబందింత అధికారులు పట్టించుకోక పోవడంతో ఏదేచాగా ట్రక్టర్ ల ద్వారా తరలిస్తున్నారు.అధికారులు చొరవతీసుకొని మట్టి దండపై అక్రమంగా వస్సులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇట్టి విషయం పైమండల తాహశీల్దార్ నాగరాజును వివరణ కోసం చరవాణిలో ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.

# సీనియర్ జర్నలిస్ట్ కుటుంబానికి టి.ఎస్.జే.యూ నేతల పరామర్శ.



**భూపాలపల్లి /సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** సినియర్ జర్నలిస్ట్ ఆకుదారి సత్యనారాయణ కుమారుడు కీ.శే.ఆకుదారి సరోవరం శ్రాస్త్రి (సుబ్బు) ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యు జె ఐ) నేతలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జే యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శి మారాపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు

### -జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి / సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** జిల్లా వ్యాప్తంగా ఎంపికైన గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పాలన అధికారులకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించి, గ్రామీణాభివృద్ధి దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా 107 మంది జిపి ఓలు ఎంపిక కాగా 100 మంది కౌన్సిలింగ్ కు హాజరయ్యారని 12 మండలాల పరిధిలో క్లస్టర్ల వారిగా అభ్యర్థులు ఇచ్చిన ఐచ్చిక మేరకు ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి క్లస్టర్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ మురళీధర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### - పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/సెప్టెంబర్ 10(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పూల మాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి ఎందరికో ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్,మహిళా నాయకురాలు కాంచనపల్లి వణిజారాణి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య,పాల్వంచ కోటేశ్వర్,ఉల్లెంగు ల నర్సయ్య, గారే బిక్షపతి,గారే ఉప్పల స్వామి,గుగులోత్ యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## .కల్యాణపు వెంకటయ్య, పరామర్శించిన అడపా అనిల్



**తల్లాడ/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం నూతన కల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు.కల్యాణపు వెంకటయ్య ప్రయాణం చేస్తుండగా యాక్సిడెంట్ అయింది.తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగుయినా చికిత్స పొందిన తర్వాత అనంతరం బలవంతపు సుందరావు ను బుధవారం పరామర్శించారు ఈ కార్యక్రమం లో. వీరబాబు. ప్రసాద్. శ్రీకాంత్. పాల్గొన్నారు

## బస్టాండ్ లో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ




**తల్లాడ/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ కేంద్రంలో లయన్స్ క్లబ్ సభ్యుడు సింగిరికొండ సతీష్ పాప సహస్ర 12వ జన్మదిన సందర్భంగా స్థానిక బస్టాండ్ లోని ప్రయాణికుల సందర్భంగా పేదలకు ఆహార పొట్లాలు సుమారు 50 మందికి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సింగరి కొండ సతీష్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే నిజమైనఆనందం ఉన్నదని అన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులు ప్రయాణికులు సహస్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు, లైన్స్ క్లబ్ సభ్యులుశీలం వెంకటరెడ్డి ,కటికి వెంకటేశ్వర్లు,యాచవరపు వెంకటరెడ్డి వెచ్చా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### - ఎస్ఐ ముత్యం రాజేందర్



**రాయపర్తి/సెప్టెంబర్ 10(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు.బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 7 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులపై కేస్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎలియ,కానిస్టేబుల్ సంపత్,గణేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదశాత్తు వాటర్ సంపు లో పడి వ్యక్తి మృతి



**గణపురం/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన తూండ్ల సురేష్, తండ్రి: రాజయ్య, వయసు: 34 సంవత్సరాలు, కులము: మున్నూరు కాపు అను అతడు గత 15 సంవత్సరములుగా చెల్పూర్ కేటీపీ పి లో గ్రేడు టు ఆర్టిషన్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అదే క్రమంలో విధి నిర్వహణలో భాగంగా మంగళవారం నాడు రాత్రి 8 గంటలకు నైట్ షిఫ్ట్ డ్యూటీ చేయడానికి వెళ్లడం జరిగింది అని డ్యూటీలో భాగంగా రాత్రి సమయంలో వాటర్ సంపు లోని వాటర్ మరియు బాటం యాష్ లెవెల్ చూస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ వాటర్ సంపు లోను పడడం జరిగింది అతనికి ఈత రాకపోవడంతో మరణించినాడని ,మృతుడి తండ్రి తూండ్ల రాజయ్య, తండ్రి : రాజలింగం ,వయసు: 60 సంవత్సరాలు ,కులము: మున్నూరు కాపు, వృత్తి :కూలి :గ్రామం: కొంపల్లి మండల: భూపాలపల్లి గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది మృతునికి ఒక కుమారుడు మరియు ఒక కుమార్తె గలదు అని గణపురం ఎస్సై రేఖ అశోక్ తెలిపారు

## రుక్మిణమ్మకు నివాళులర్పించిన టీసీసీ రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాదరావు.




**తల్లాడ/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి రుక్మిణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాదరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీసీసీ తల్లాడ మండల సలహాదారు దారా సంతోష్ ఉన్నారు.

## పిడుగు పడి యువకుడు మృతి



**సత్తుపల్లి/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** అకాల వర్షంతో పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వరాల ప్రకారం. సత్తుపల్లి మండలం పాకల గూడెం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావతు పాషా, కాంతమ్మల దంపతుల రెండోవ కుమారుడు ధారావత్తు చిన్న మహేష్ (35) బుధవారం గ్రామ సమీపం పొలంలో గేదెలు మేపుతుండగా ఒక్కసారిగా అకాల వర్షం రావడంతో చెట్టు కిందకు వెళ్ళాడు. అదే సమయంలో ఆకాశం నుంచి పిడుగు అతని సమీపంలో పడటంతో అపస్మారక స్థితి కి వెళ్ళడం చుట్టుపక్కల వారు గమనించి వెంటనే సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ధారావత్ చిన్న మహేష్ (35) మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటన పై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలిసిన సత్తుపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కూసం పూడి మహేష్, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట షేక్ చాంద్ భాషా, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్ పర్వత నేని వేణు, గుంద్ర రఘు, మేకల నరసింహారావు, మిద్దె శీను, తదితరులు ఉన్నారు.

# వీధికుక్కల స్వైర విహారంతో పలువురుకి తీవ్రగాయాలు.

### చికిత్స కోసం ఎంజిఎంకు తరలింపు.- కోళ్ల ఫారం యాజమాన్యంపై మాంసం విక్రయ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుల మొర.





**వేలేరు /సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలంలోని పలుగ్రామాలలో వీధి కుక్కల స్వైరవిహారం రోజురోజుకు పెరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. గ్రామాలలో పాలక వర్గం లేకపోవడం ఇందుకు నిదర్శనంగా ఉండడమే కాకుండా గ్రామాలలో మాంసం విక్రయ దారుల చికెన్ వ్యర్థాలు చుట్టుప్రక్కల కోళ్ళ ఫారాలు ఉండడం వలన కోళ్ళ ఫారంలో చనిపోయిన కోళ్ళను ఆరు బయట పడవేయటం, చికెన్ వ్యర్థాలను తినడంతో పచ్చి మాంసానికి అలవాటు పడిన వీధికుక్కలు బుధవారం ఒక్కరోజే మల్లికుదుర్లలో 7 ని, ఇటీవలే పీచరలో 7 రు దాదాపుగా 14 మంది కుక్కకాటుకు గురైనారనే సమాచారం మేరకు వేలేరు పిహెచ్ సి డా. మేఘనను, ఇంచార్జ్ డాక్టర్ నవీన్ కుమార్ ను వివరణ కోరగా వాలివివరాల ప్రకారం మండలంలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉండడం నిజమేకాని ఈరోజుదాదావుగా మల్లికుదుర్ల గ్రామంలో 7 రు కుక్కకాటుకు గురికాగా వారికి ప్రధమచికిత్స చేయడం జరిగిందని అందులో 3 రికి కుక్కకాటు గాయాలు ఎక్కువ కావడంతో 108 అంబులెన్స్ పంపించడం జరిగిందని తెలిపారు.108 సిబ్బంది టెక్నీషియన్ ఇఎంటి దినేష్ పైలెట్ రహీమొద్దీన్ చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించడం జరిగింది. కోళ్ళ ఫారం యాజమాన్యం చనిపోయిన కోళ్ళను విచ్చలవిడిగా పడేసే వారిపైనే కాకుండా మాంస విక్రయ దారులపై అధికార యంత్రాగం చట్టపరమైన తగుచర్యలు తీసుకోవడమే కాకుండా వీధికుక్కలను నియంత్రించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బాధుతులు కోరుతున్నారు.

# పంది పంపుల వాగుపై నాలుగు కోట్లతో బ్రిడ్జి మంజూరు

## ఫలించిన ఎమ్మెల్యే కృషి



**బయ్యారం/సెప్టెంబర్ 10(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని కోయగూడెం- కాచినపల్లి గ్రామాల మధ్య పందిపంపుల వాగు దాటాడానికి స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడంతో సమస్య తీవ్రతను గ్రహించిన ఎమ్మెల్యే నాలుగు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులను మంజూరు చేపించినట్లు స్థానికులు తెలిపారు.మంజూరైన నిధుల పట్ల స్థానికులు ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.దీనితో మండలంలోని ఏజెన్సీ గ్రామాల లింకు రోడ్లను కలుపుతూ ఇల్లందు నియోజకవర్గమునకు మండలంలోని ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారి సౌకర్యం మెరుగవుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మండల అభివృద్ధికి నిధులు మంజూరి చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఇమ్మానీయేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** నియోజక వర్గంలోని ప్రతి కార్యకర్త కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు సింగపురం ఇమాన్యు ల్ రాజు అన్నారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు తల్లి గన్ను జయ మ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది.విషయం తెలు సుకున్న కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ బుధవా రం మృతురాలి ఇంటికి వెళ్లి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షు డు సింగపురం నాగయ్య , నియోజక వర్గ సోషల్ మీడి యా కన్వీనర్ రడపక రాజ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సింగపు రం దయాకర్,తిరు మలనాథ స్వామి దేవస్థాన మాజీ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య,మండలప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాల్మన్ రాజు,తాటికొండ సంపత్, శేఖర్, ప్రతీష్ ,జోగు రామచంద ర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలినడకన కొండగట్టుకు చేరుకున్న కొత్తపెల్లి హనుమాన్ స్వాములు





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన ముక్కెర మధుకర్ యాదవ్, వడ్లకొండ గణేష్ గౌడ్ ఇద్దరూ హనుమాన్ స్వాములు కొత్తపెల్లి నుండి కొండగట్టు వరకు గత మూడు రోజుల క్రితం కాలినడకన వెళ్లి మంగళవారం వరకు కొండగట్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగాహనుమాన్ స్వాములు ముక్కెర మధుకర్ యాదవ్, వడ్లకొండ గణేష్ గౌడ్ మాట్లాడుతూ గత 41 రోజులుగా హనుమాన్ మాల వేసి కొత్తపెల్లి గ్రామం లోని హన్ మాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి గత మూడు రోజుల క్రితం బయలుదేరి సుమారు 250 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి మంగళ వారం వరకు కొండగట్టు అంజన్న దేవాలయంకు చేరు కుని మాల విరమణ చేయడం జరిగింది అన్నారు. అనంతరం కొండ గట్టు అంజన్న ను దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది అన్నారు.

## మల్లికార్జున స్వామి టెంపుల్ చేర్మెన్ ప్రభాకర్ కు సన్మానం



**వర్ధన్నపేట/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ ప్రభాకర్ ను కొత్తపెల్లి లేబర్తి గ్రామ ప్రజలు బుధవారం ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన దేవస్థానం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి చైర్మన్గా పదవి బాధ్యతలు తీసుకుని కొత్త పెల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా కొత్తపెల్లి గ్రామ ఎస్సీ కుల పెద్ద మనుషులు, గౌడ పెద్ద మనుషులు చైర్మన్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ల్లోతుల రవి,జన్ను రాములుబీసిపోక రాములు,బీసీ పోక మైసయ్యజోసెఫ్,వీరం,గౌడ సంఘ పెద్ద మనుషులుతాళ్లపల్లి కృష్ణమూర్తి,లవ కుమార్కాంతయ్య,ల్యాబర్తి గ్రామ నాయకులుసూరారపు నిరంజన్ మాజీ ఎంపిటిసి,మరిది ప్రశాంత్,మిట్టపల్లి రమేష్మరద బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళుతున్న సి సి లకు ఘన సన్మానం...

**గూడూరు/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):**బదిలీపై వెళుతున్న సి సిలు రమేష్, ఐలయ్య లకు బుధవారం మండల మహిళా సంఘాలు ఘన సన్మానంచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గూడూరు మండలంలోని ఐకెపి ఉదయశ్రీ మండల సమాఖ్య లో గూడూరు క్లస్టర్ సీసీ కందిక రమేష్, ఆయోధ్య పురం క్లస్టర్ సిసి కందిక ఐలయ్య లకు శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా ఉన్నత ప్రగతి పథంలో నడిపించి మహిళా సంఘాలకు అనేక సేవలు అందించి మహిళలను చైతన్యవంతులుగా చేసి, గ్రూపులుగా సమకూర్చి వారికి బ్యాంకు లోన్లు అందేవిదంగా మహిళల యొక్క అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి సేవలు అందించారని తెలిపారు. అందరితో నోటిలో నాలుకల తోటి సహ ఉద్యోగులతో అధికారులతో మంచి సత్రువర్తనతో నడవడికతో కలిసిమెలిసి ఉన్నారాని తెలిపారు. వారు మండలం నుండి ట్రాన్స్ఫర్ కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. అయినా ఉద్యోగరీత్యా బదిలీలు తప్పని సరే అని అన్నారు. అనంతరం సి సి ఐలయ్య, రమేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగాలని ఎంతో కృషి చేశామ్మన్నారు.మొదట్లో డ్వాక్రా గ్రూపులు చేసి మహిళలను ఏకం చెసి సంఘాలుగా కట్టామని,







బ్యాంకులద్వారా లోన్ తీసుకొనే సదుపాయాలను గ్రామ మహిళలకు అవగాహనా కార్యక్రమాలలు ఎన్నో చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండాలని వివరించారు. మహిళలు ఐకమత్యంతో ఉండి ప్రభుత్వం అందిస్తున్న లండ్వారా ఆర్థికంగా ఎదగాలని సూచనలు అందించారు. కుటుంబ బాధ్యత లు మోస్తూ చిన్న చిన్న విషయాలు లోతుగా ఆలోచన చెసి మనసు పాడుచేసుకొని రోగాలు కోని తెచ్చుకోవద్దని తెలిపారు. ఎ సమస్యనైనా ప్రశాంతంగా అలోచిస్తే పరిష్కారం దొరుకుతుందన్నారు. సంఘలో తీసుకున్న లోన్లు కుటుంబాని నిలబెట్టే విదంగా సొంత వ్యాపారం చేసుకొంటూ తమ కలపై తాము నిలబడే విదంగా ప్రణాళికలు రూపుదిద్దు కోవాలని సూచించారు. డబ్బును వృధాగా ఖర్చులు పెట్టవదని రూపాయి, రూపాయి పొదుపు చేసుకొవాలని వివరించారు. సంఘ సభ్యులు ప్రతినెలా బ్యాంక్ లోన్ కట్టే విధానంలో పొదుపులు అప్పులు వాటి ఇంట్రస్ట్ కలిపి కట్టాలని సంఘా లకు సూచనలు అందించారు. గూడూరు మండలం లో తాము చేసిన సేవలను గుర్తించుకొని తమకు సన్మానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంల్లో సంబంధిత అధికారులు, మహిళా సంఘాలు, నాయకులు, మండల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## -కళాశాల ప్రిన్సిపాల్ రాజమణి.



**బయ్యారం/సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** బయ్యారం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ,భూమి కోసం,భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సంతోష్, కుమారస్వామి,గిరి,సరిత,సదాశివుడు,భాస్కర్,బాబూలాల్,మనోజ్ కుమార్,సుస్మిత,రాములు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై సాయిబాబు ని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు





**వర్ధన్నపేట/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల వర్ధన్నపేట ఎస్సై గా భాద్యతలు చేపట్టిన సాయిబాబు ని బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్మిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తూల్ల రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,లు కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా శాలువా కప్పి బోకే అందించారు. ఈ సందర్భంగా వారి వెంట పులి శ్రీనివాస్ గౌడ్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ యాదవ్, ఖీమానాయక్, కొండేటి మహేందర్, బెజ్జం పాపారావు, విలాసారపు వెంకట్ గౌడ్,ఐత సుధాకర్, కొండేటి సుధాకర్, బాబూలాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, చందు రవి యాదవ్, లూనావత్ సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఎన్ఎస్పి కాలువ పూడిక తీపించిన జక్కంపూడి కిషోర్



**తల్లాడ/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో ఎన్ఎస్పి కాలువ నీరు రావటానికి చాలా ఇబ్బందులు కారంగా ఉంది స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కంపూడి కిషోర్ గ్రామస్తులు అందరూ కలిసి మాట్లాడారు ఆయన వెంటనే జెసిబి పిలిపించి కాలవ శుభ్రపరచి నీటిని రైతులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ళను కూడా పరిశీలించారు గ్రామస్తులతో కలిసి ఉన్న సమీక్షలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు తోట రామారావు నన్నావు వెంకటేశ్వర్లు తోట బాబు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జమీయతుల్ ఉలమా హింద్ మండల కమిటీ ఎన్నికలు



సయ్యద్ అబ్దుల్ కలాం




మహ్మద్ జహంగీర్ (చోటు)

**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్ 10( జర్నలిస్ట్ వార్త):**ధర్మసాగర్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జామియా మస్జిద్ ఆవరణలో బుధవారం రోజు నా జమీయతుల్ ఉలమా హింద్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా జమీయతుల్ ఉలమా హింద్ అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్, మహ్మద్ దిల్షాద్ హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.సమావేశంలో మండలానికి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో సయ్యద్ అబ్దుల్ కలాం మండల అధ్యక్షుడిగా, షేక్ మొయినొద్దీన్, ముంతాజ్ ఆలం ఉపాధ్యక్షులుగా, మహ్మద్ జహంగీర్ (చోటు) కార్యదర్శిగా, సయ్యద్ అబ్దుల్ గఫూర్ సహాయ కార్యదర్శిగా, మహ్మద్ సాదిక్ పాష కోశాధికారిగా ఎన్నికయ్యారు.అలాగే మహ్మద్ యాసీన్ మియా, షేక్ గఫూర్, మహ్మద్ యాకూబ్, లాల్ మహ్మద్, సయ్యద్ అబ్దుల్లా, మహ్మద్ అంకూస్, మహ్మద్ రఫి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా నాయకులు అభినందించారు. సమాజ సేవ, మైనారిటీ అభ్యున్నతి, విద్యా అభివృద్ధి, సాంఘిక సౌహార్ధం కోసం క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక మత పెద్దలు, మస్జిద్ ఇమామ్‌లు, యువత, సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజీ పడితే.. ఇద్దరూ గెలిచినట్టే

## - ఎస్సై సాయి బాబు







**వర్ధన్నపేట/సెప్టెంబర్10(జర్నలిస్ట్ వార్త):** శత్రువులను పెంచుకుంటూ వెళ్తే శత్రుత్వమే పెరుగుతుందని రాజీ పడితే.. ఇద్దరూ గెలిచినట్టేనని రాజీమార్గమే రాజ మార్గమని వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ శత్రువులను పెంచుకుంటూ వెళ్తే శత్రుత్వమే పెరుగుతుందని రాజీ పడితే.. ఇద్దరూ గెలిచినట్టేనని రాజీమార్గమే రాజ మార్గమన్నారు. వివిధ కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతున్న వారు ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ కేసులకు సంబంధించి యాక్సిడెంట్, గొడవ, చీటింగ్, భూతగాదాలు వివాహ సంబంధానికి సంబంధించిన కేసులపై రాజీ పడదగిన కేసులపై రాజీపడి కేసులను క్లోజ్ చేసుకోవాలన్నారు. రాజా మార్గమే రాజ మార్గమని మరోసారి గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలి సూచించారు.